# ఆంధ్రప్రదేశ్ - పారిశ్రామిక రంగం

- ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటికి పారిశ్రామికంగా ఎంతో వెనుకబడి ఉంది.
- 60వ దశకంలో కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలను స్థాపించడంతో రాష్ట్రానికి పారిశ్రామిక కళ వచ్చింది.
- 1980 దశాబ్ద కాలంలో పెద్ద ఎత్తున పారిశ్రామికీకరణం జరిగి మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాల సరసన మనరాష్ట్రం చేరింది.
- రాష్ట్ర విభజనానంతరం అత్యధిక పరిశ్రమలు తెలంగాణకు వెళ్లిపోయాయి. దాంతో పారిశ్రామికంగా మళ్లీ ఆంధ్రప్రదేశ్ వెనుకబడింది.



**పరిశ్రమలను ప్రధానంగా 4 రకాలుగా విభజించవచ్చు. అవి.**

1. భారీ పరిశ్రమలు
2. మధ్యతరహా పరిశ్రమలు
3. లఘు పరిశ్రమలు
4. కుటీర పరిశ్రమలు

## భారీ పరిశ్రమలు

- ఉత్పత్తి రంగంలో రూ.100 కోట్ల కంటే ఎక్కువ; సేవారంగంలో రూ.40 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడి ఉన్న పరిశ్రమలను భారీ పరిశ్రమలు అంటారు.
- భారీ పరిశ్రమలను ప్రభుత్వరంగంలో స్థాపించారు.

## మధ్యతరహా పరిశ్రమలు

- ఉత్పత్తి రంగంలో రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు; సేవారంగంలో రూ.2 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకు పెట్టుబడి ఉన్న పరిశ్రమలను మధ్యతరహా పరిశ్రమలు అంటారు
- మధ్యతరహా పరిశ్రమలను ఎక్కువగా ప్రయివేటు రంగంలో స్థాపించారు.

## లఘు పరిశ్రమలు

- ఉత్పత్తి రంగంలో రూ. కోట్లు, సేవారంగంలో రూ.2 కోట్లకు మించకుండా పెట్టుబడి ఉన్న పరిశ్రమలను లఘు పరిశ్రమలు అంటారు. వీటిని పూర్తిగా ప్రయివేటు రంగంలో స్థాపించారు.

## కుటీర పరిశ్రమలు

- పూర్తిగా లేదా పాక్షికంగా కుటుంబ సభ్యులు కలిసి నామ మాత్రపు పెట్టుబడితో నిర్వహించే పరిశ్రమలను కుటీర పరిశ్రమలు అంటారు.

## ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమైన పరిశ్రమలు:

**వ్యవసాయాధార భారీ పరిశ్రమల్లో ముఖ్యమైనవి.**

1. వస్త్ర పరిశ్రమ
2. చక్కెర పరిశ్రమ
3. జనపనార పరిశ్రమ
4. పొగాకు పరిశ్రమ
5. నూనె పరిశ్రమ
6. ఆహార సంబంధిత పరిశ్రమ

- మన రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం అధికం కాబట్టి ఆహార వాణిజ్య పంటలను పెద్ద ఎత్తున పండిస్తున్నారు. వ్యవసాయ సంబంధిత పరిశ్రమల్లో చాలావరకు వాణిజ్య పంటలు ప్రధాన పాత్ర వహిస్తున్నాయి.
- రాష్ట్ర ఆదాయంలో సగంపైనా వ్యవసాయ సంబంధిత పరిశ్రమల ద్వారా లభిస్తోంది.

### వస్త్ర పరిశ్రమ

- ఆంధ్రప్రదేశ్‌లో పత్తి పంట ప్రధానంగా కోస్తా ప్రాంతంలో తర్వాత రాయలసీమలో పండుతుంది.
- ముఖ్యంగా గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో పండుతుంది.
- మొదటి వస్త్ర పరిశ్రమను 1915 - 18 మధ్య కాలంలో తూర్పుగోదావరిలోని పండెల్ల పాకలో స్థాపించారు. ఇది ప్రస్తుతం పనిచేయడం లేదు.
- 1921లో అనంతపురం జిల్లా, రాయదుర్గంలో మరొక వస్త్ర పరిశ్రమను ఏర్పాటు చేశారు.

| వస్త్రపరిశ్రమ | స్థాపించిన సంవత్సరం | ప్రాంతం |
|---|---|---|
| ఆదోని కాటన్ మిల్స్ లిమిటెడ్ | 1949 | ఆదోని |
| రాయలసీమ మిల్స్ లిమిటెడ్ | 1950 | రామ్‌నగర్ (కర్నూలు) |

| | | |
|---|---|---|
| ఆదోని స్పిన్నింగ్ వీవింగ్ కంపెనీ లిమిటెడ్ | 1956 | ఆదోని |
| ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ | 1965 | ఎమ్మిగనూరు (కర్నూలు) |
| మదనపల్లి స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ | 1966 | మదనపల్లి (చిత్తూరు) |
| ఆంధ్ర కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ లిమి | 1954 | గుంతకల్ (అనంతపురం) |
| కడప స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ | 1983 | సాంసుపల్లి (కడప) |
| చిత్తూరు టెక్స్‌టైల్స్ లిమిటెడ్ | 1968 | బంగారుపాలెం (చిత్తూరు) |
| అనంతపూర్ కాటన్ మిల్స్ లిమిటెడ్ | 1978 | ఎర్రన గుంటపల్లి (అనంతపురం) |
| తిరుపతి కాటన్ మిల్స్ | - | రేణిగుంట |
| శ్రీ వెంకటాచలపతి మిల్స్ | - | తిరుపతి |
| గోమతి స్పిన్నర్స్ | - | బంగారుపాలెం (చిత్తూరు) |
| అభిరామ్ కాటన్ మిల్స్ | 1973 | సూళ్లూరు పేట (నెల్లూరు) |
| జ్యోతి ప్రకాష్ స్పిన్నింగ్ మిల్స్ | 1982 | తడ (శ్రీకాకుళం) |

- వస్త్ర పరిశ్రమ అధికంగా రాయలసీమలో కేంద్రీకృతమైంది.
- వస్త్రపరిశ్రమలు అధికంగా ఉన్న జిల్లా - చిత్తూరు

### పంచదార పరిశ్రమ



- చెరకు పంట వృద్ధి, అధిక దిగుబడులు, నూతన వంగడాలు పంచదార పరిశ్రమ అభివృద్ధికి దోహదపడతాయి.
- పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కృష్ణా, విశాఖపట్నం జిల్లాల్లో చెరకు అధికంగా పండిస్తారు.

- రాష్ట్రం మొత్తం మీద సహకార రంగంలో చక్కెర పరిశ్రమలు అధికంగా ఉన్నాయి.
- ఆంధ్రప్రదేశ్‌లో మొదటి పంచదార పరిశ్రమను 1933లో విశాఖపట్నంలో ఏటికొప్పాక వద్ద స్థాపించారు.

### ఆంధ్ర చక్కెర పరిశ్రమ

- ఈ పరిశ్రమను పశ్చిమగోదావరిలోని తణుకులో 1952లో ప్రయివేటు రంగంలో స్థాపించారు.
- ఈ పరిశ్రమలో చక్కెరతోపాటు సూపర్ ఫాస్పేట్లు, క్లోరిన్, సల్ఫ్యూరిక్ ఆమ్లం, ఎసిటిక్ ఆమ్లం, పరిశ్రమల ఆల్కహాల్, కాస్టిక్‌సోడా, ఆలం, క్లోరో సల్ఫ్యూరిక్ ఆమ్లం లాంటి రసాయనాలు తయారుచేస్తారు. వీటితోపాటు అంతరిక్ష వాహనాల కోసం ఉపయోగపడే ఇంధనాన్ని కూడా ఈకర్మాగారం ఉత్పత్తి చేస్తుంది.

### ప్రయివేటు రంగంలో చక్కెర కర్మాగారాలు

- దక్కన్ షుగర్స్ - సామర్లకోట (తూర్పుగోదావరి)
- సర్వారాయ షుగర్స్ లిమిటెడ్ - చెల్లూరు
- కిర్లంపూడి షుగర్ మిల్స్ - పిఠాపురం
- కేసీపీ లిమిటెడ్ - లక్ష్మీపురం, ఉయ్యూరు
- జైపూర్ మిల్స్ – చాగల్లు

### సహకారం రంగంలో చక్కెర మిల్లులు ఎక్కడెక్కడ ఉన్నాయంటే



కొవ్వూరు (పశ్చిమగోదావరి), అనకాపల్లి (విశాఖపట్నం), చిత్తూరు, నంద్యాల, దొలతాపూర్ (కడప), ఏటికొప్పాక, ఆముదాల వలస, పాయకరావు పేట (తాండవ కో ఆపరేటివ్ షుగర్స్).

### జనపనార పరిశ్రమ

- రాష్ట్రంలో జనపనార ముఖ్యంగా కోస్తా జిల్లాల్లోని శ్రీకాకుళం, కృష్ణా, విజయనగరం; గుంటూరు, తూర్పుగోదావరిలో ఈ పంట వ్యాప్తి ఎక్కువగా ఉంది.
- భారతదేశంలో జనపనార పరిశ్రమలో ఆంధ్రప్రదేశ్ ద్వితీయ స్థానంలో ఉంది.
- జనపనార పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌లో 1905లో ప్రారంభమైంది.
- ఆంధ్రాలో మొదటి జనపనార మిల్లు - ఏలూరులోని శ్రీకృష్ణా జ్యూట్ మిల్లు.
- ఇవేకాకుండా చిట్టివలస, నెల్లిమర్ల, గుంటూరు ఒంగోలులో జనపనార పరిశ్రమలు ఉన్నాయి.
- ప్యాకింగ్ పనుల్లో చాలావరకు కృత్రిమ నారతో చేసిన వస్తువులను వాడటం వల్ల జనపనారకు ప్రాముఖ్యం తగ్గింది. ఈ పంట విస్తీర్ణం ఉత్పత్తి దెబ్బతింది.

## పొగాకు పరిశ్రమ



- పొగాకు ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలో రెండో స్థానంలో ఉండగా, మనదేశంలో ఆంధ్రప్రదేశ్‌ది రెండో స్థానం.
- భారతదేశ **హవానా**గా ఆంధ్రప్రదేశ్‌ను పిలుస్తారు.ఇ గుంటూరు జిల్లాలో పండించే వర్జీనియా పొగాకు ప్రపంచంలోనే అత్యంత మేలైన రకంగా గుర్తింపు పొందింది.
- గుంటూరులోని ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ కంపెనీ నవ భారత్ టొబాకో లిమిటెడ్ కంపెనీ, జమీడాల బ్రదర్స్ టొబాకో లిమిటెడ్ కంపెనీలు అత్యంత ముఖ్యమైన ఎగుమతిదారులు.
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం ఆరు సిగరేట్ పరిశ్రమలు ఉండగా వీటిలో గ హైదరాబాద్‌లోనే ఉన్నాయి.
- ఒక్క సిగరేట్ పరిశ్రమ మాత్రమే తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు లో ఉంది.

## కాగితపు పరిశ్రమ

- కాగితపు పరిశ్రమను కావలసిన ముడి పదార్థాలు వెదురు, గడ్డ మెత్తని కలప.
- ఆంధ్రప్రదేశ్‌లో మొదటి కాగితపు పరిశ్రమను 1924లో రాజమండ్రిలో స్థాపించారు.దీన్నే ఆంధ్ర పేపర్ మిల్స్ లిమిటెడ్ అని పిలుస్తారు. 1929 వరకు ఈ పేపర్ మిల్లును కర్ణాటక పేపర్ మిల్స్‌గా పిలిచేవారు.



- 1970లో రాయలసీమ పేపర్ మిల్స్‌ను ఆదోనిలో టీజీఎల్ గ్రూప్ ప్రారంభించింది. ఈ పరిశ్రమకు 42,000 టన్నుల ఉత్పాదన సామర్థ్యం ఉంది.

## ముఖ్య కాగిత పరిశ్రమలు

1. ఆంధ్ర పేపర్ మిల్స్ - రాజమండ్రి
2. రాయలసీమ పేపర్ మిల్స్ - గొందిపర్ల కర్నూలు
3. పెన్నార్ పేపర్ మిల్స్ – కడప
4. వంశధార పేపర్స్ - మండపం (శ్రీకాకుళం)
5. డెల్టా పేపర్ మిల్స్ - వేండ్ర (పశ్చిమ గోదావరి)
6. కోస్టల్ పేపర్స్ - మాధవరాముడు పాలెం (తూర్పు గోదావరి)
7. సూర్యచంద్ర పేపర్ మిల్స్ - మారెడుబాక (తూర్పు గోదావరి)
8. సిరికాల్ పేపర్ మిల్స్ - నెల్లూరు
9. కొల్లేరు పేపర్స్ - బొమ్మలూరు (కృష్ణా)

ఆంధ్రప్రదేశ్‌లో స్ట్రా బోర్డ్స్ పరిశ్రమ కూడా కేంద్రీకృతమై ఉంది. ఇందులో కొన్ని కర్మాగారాలు

i. ఆంధ్రప్రదేశ్ స్ట్రా బోర్డ్ మిల్ లిమిటెడ్ - భీమవరం (పశ్చిమ గోదావరి)

ii. వీరవెంకట సత్యనారాయణ స్ట్రా బోర్డ్స్ లిమిటెడ్ - పశ్చిమ గోదావరి

**ఖనిజాధారిత, ఇంజినీరింగ్ ఆధారిత పరిశ్రమలు:**

- భారతదేశంలో పారిశ్రామికీకరణం పెద్దస్థాయిలో జరగడానికి అవకాశాలు కల్పించినప్పుడు దేశంలో ఇంజినీరింగ్ పరిశ్రమల అభివృద్ధి అవసరం అని భావించారు.
- ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అనేక భారీ, మధ్యతరహా పరిశ్రమలు నెలకొల్పారు. ఇవి ఎక్కువగా విశాఖపట్నం, చిత్తూరు, గుంటూరు, కృష్ణా జిల్లాల్లో కేంద్రీకృతమయ్యాయి.

| పరిశ్రమ | ప్రాంతం | ఉత్పత్తులు |
|---|---|---|
| విశాఖ ఉక్కు కర్మాగారం | విశాఖపట్నం | ఉక్కు ఉత్పత్తులు |
| హిందుస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ | విశాఖపట్నం | నౌకలు |
| భారత్ హెవీ ప్లేట్స్ అండ్ వెసల్స్ | విశాఖపట్నం | ప్రెజర్ వెసల్స్ రసాయన పరిశ్రమల సామాగ్రి |
| హిందుస్థాన్ పెట్రోలియం లిమిటెడ్ | విశాఖపట్నం | పెట్రోల్, డీజిల్ గ్యాస్, నాఫ్తా |
| హిందుస్తాన్ జింక్ లిమిటెడ్ | విశాఖపట్నం | జింక్ ఉత్పత్తులు |
| డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా | విశాఖపట్నం | |
| ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలిమిటెడ్ | ఎర్రగుంట్ల (కడప) | ఎరువులు |

| | | |
|---|---|---|
| కోరమండల్ ఫెర్టిలైజర్స్ (1967) | విశాఖపట్నం | ఎరువులు |
| గోదావరి ఫెర్టిలైజర్స్ | కాకినాడ (తూర్పుగోదావరి) | ఎరువులు |
| ఆంధ్రా ఫెర్టిలైజర్స్ | తాడేపల్లి (గుంటూరు | ఎరువులు |
| కృష్ణా ఇండస్ట్రియల్ కార్పొరేషన్ | నిడదవోలు (పశ్చిమగోదావరి) | ఎరువులు, రసాయనాలు |

## సిమెంటు పరిశ్రమ



- ఆంధ్రప్రదేశ్‌లో సిమెంటు పరిశ్రమను 1939లో ప్రారంభించారు.
- మొదట్లో రెండు పరిశ్రమలు ఉండేవి. అవి ఆంధ్రా సిమెంటు పరిశ్రమ (విజయవాడ, 1940), అసోసియేటెడ్ సిమెంట్ పరిశ్రమ (తాడేపల్లి - గుంటూరు, 1939)
- 1955లో కర్నూలు జిల్లా డ్రోణాచలం తాలూకా బేతంచర్ల వద్ద పాణ్యం సిమెంట్ పరిశ్రమని సాపించారు.
- 1958లో కేసీపీ లిమిటెడ్‌ను మాచర్ల (గుంటూరు)లో స్థాపించారు.
- సిమెంటు పరిశ్రమ అభివృద్ధి చెందడానికి కావాల్సిన ముఖ్య ఖనిజం సున్నపురాయి.
- సున్నపురాయి ఎక్కువగా లభించే కడప, కర్నూలు, గుంటూరు జిల్లాల్లో సిమెంటు పరిశ్రమలు ఎక్కువగా కేంద్రీకృతమయ్యాయి.

## రాష్ట్రంలో ముఖ్యమైన సిమెంటు పరిశ్రమలు

1. ఎల్ అండ్ టీ సిమెంట్స్ - తాడిపత్రి (అనంతపురం)
2. పెన్నా సిమెంట్స్ - తాడిపత్రి (అనంతపురం)
3. కోరమండల్ సిమెంట్స్ - చిలమకూరు (కడప)
4. టెక్స్ మాకో సిమెంట్ లిమిటెడ్ - ఎర్రగుంట్ల (కడప)
5. పాణ్యం సిమెంట్స్ - డ్రోణాచలం (కర్నూలు)
6. అసోసియేటెడ్ సిమెంట్స్ - తాడేపల్లి
7. ప్రియదర్శిని సిమెంట్స్ - రామాపురం (కృష్ణా)
8. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - ఎర్రగుంట్ల(కడప)

## విశాఖ ఉక్కు కర్మాగారం

- విశాఖ ఉక్కు కర్మాగారాన్ని 1971లో ప్రారంభించారు. ఆగస్టు 1 1992 లో దీన్ని జాతికి అంకితమిచ్చారు. భారతదేశంలో సముద్ర తీరంలో ఉన్న ఉక్కు కర్మాగారం ఇదే. దక్షిణభారత దేశంలో మొదటి సమగ్ర ఉక్కు కర్మాగారం కూడా ఇదే.



## కుటీర పరిశ్రమలు

- ఆంధ్రప్రదేశ్ ప్రాచీన కాలం నుంచి కుటీర పరిశ్రమలకు పేరొందింది. కుటీర పరిశ్రమల్లో ముఖ్యంగా చేనేత వస్తువులు, పట్టు వస్త్రాలు, తివాచీలు, చాపలు, దంతపు వస్తువులు, పీచు వస్తువులు, బొమ్మలు, అద్దకపు వస్త్రాలు, అల్లికలు, వెండి నగిషీ వస్తువులు, ఇత్తడి సామాగ్రి తయారవుతున్నాయి.
- కుటీర పరిశ్రమల్లో చేనేత పరిశ్రమ అతిపెద్ద పరిశ్రమ.

## ముఖ్య కుటీర పరిశ్రమలు



1. ఏటి కొప్పాక - లక్క బొమ్మలు
2. కొండపల్లి (విజయవాడ) - రంగు రంగుల బొమ్మలు
3. ఏలూరు - తివాచీలు
4. తిరుపతి - చందనపు బొమ్మలు
5. చీరాల (ప్రకాశం) - టై అండ్ డై (స్కిల్స్)
6. జరీ చీరలు - గద్వాల్ (అనంతపురం),వెంకటగిరి (నెల్లూరు),ఉప్పాడ, ధర్మవరం (అనంతపురం), గుంటూరు
7. గాజులు - గుత్తి, శ్రీ శ్రీకాళహస్తి , సింహాచలం
8. కలంకారీ - పెడన, మచిలిపట్నం
9. ఇత్తడి సామాగ్రి - కాళహస్తి


adda247
#1
GOVT. EXAM
PREP APP
India's Largest
Online Community
bankersadda
sscadda
teachersadda
Current Affairs
Latest & Updated
ताज़ा खबरें फटाफट पढ़ें

Adda247 App

తెలుగు
adda247